వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 120 VEKUVA SAMAYAM TELUGU DAILY

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: బుధవారం 20 మే 2026






## పుతిన్ భారత పర్యటన ఖరారు..

**సమయం ప్రతినిధి:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం-2026లో పాల్గొనేందుకు పుతిన్ భారతదేశం వస్తున్నారని రష్యా ప్రభుత్వ ప్రధాన కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి యూరి ఉషకోవ్ మంగళవారంనాడు తెలిపారు.

ఏడాది వ్యవధిలోనే పుతిన్ భారతదేశంలో పర్యటించనుండటం ఇది రెండోసారి అవుతుంది. 2025 డిసెంబర్‌లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించారు. 23వ ఇండియా-రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. పుతిన్ పర్యటనతో ఇరుదేశాల రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాల బంధాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారు. చివరిసారిగా బ్రిక్స్ నేతలు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో గత ఏడాది జూలైలో జరిగిన 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. భారతదేశం ఈ ఏడాది బ్రిక్స్ కూటమి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది.



## నివాళి.. విమర్శలు..

**సమయం ప్రతినిధి:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, నిషేధిత ఎల్‌టీటీఈ వ్యవస్థాపకుడు ప్రభాకరన్‌కు నివాళి అర్పించడం రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రభాకరన్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా విజయ్ సందేశంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. బీజేపీ వ్యాఖ్యలకు టీవీకే పార్టీ కౌంటర్ ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీలంక తమిళులు మే 18వ తేదీన ప్రభాకరన్ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా విజయ్, శ్రీలంక తమిళులతో ఐక్యత కోరుకుంటూ, ప్రభాకరన్‌కు నివాళులర్పిస్తూ ఓ ట్వీట్ చేశారు. గతంలో కూడా విజయ్ ప్రభాకరన్‌ను తమిళులకు తల్లిలాంటి నాయకుడు అని ప్రశంసించారు. విజయ్ చర్యపై బీజేపీ విమర్శలు గుప్పించింది. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు ప్రభాకరన్ సంస్థ కారణమనే సంగతి తెలిసిందే. రాజీవ్ గాంధీ కొడుకు రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం టీవీకేకు తమిళనాట మిత్రపక్షంగా ఉంది.



## ఆర్థిక తుఫాన్ రాబోతోంది..

**ఢిల్లీ, సమయం ప్రతినిధి:** ఐదు రోజుల్లో రెండు సార్లు ఇంధనం ధరలు పెరగడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో ఆర్థిక తుఫాన్ రాబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలనుందని, సాధారణ ప్రజానీకంపై ఇది పెనుభారం కానుందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో రెండ్రోజుల పర్యటనకు వచ్చిన రాహుల్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ, బిలియనీర్లు, పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వ ఆర్థిక విధానాల రూపకల్పన జరిగిందన్నారు. ఇది పూర్తిగా కుప్పకూలనుందని చెప్పారు. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపై ఆర్థిక సంక్షోభ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వివరించారు.



## తెలంగాణ పీజీఈసెట్ షెడ్యూల్ మార్పు..

**సమయం ప్రతినిధి:** తెలంగాణలో నిర్వహించనున్న టీజీ పీజీఈసెట్ - 2026 పరీక్ష షెడ్యూల్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముందుగా మే 28వ తేదీన నిర్వహించాల్సిన పరీక్షను జూన్ 1వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే మే 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. పరీక్ష తేదీ మార్పుతో అభ్యర్థులు అయోమయానికి గురికాకుండా అధికారిక షెడ్యూల్‌ను పరిశీలించాలని సూచించారు. మే 28వ తేదీకి బదులుగా జూన్ 1వ తేదీన పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# MCRHRD లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

**(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్):** పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సిఎం చెప్పారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశం జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సీఎం జిల్లాలో సమస్యల పరిష్కారం, పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరుచూ తనను కలవాలన్నారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి



శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.






# సంపాదకీయం

## ప్రజాస్వామ్యమా, రాజకీయ మాయా?

ప్రపంచ రాజకీయ చరిత్రలో 'ప్రజాస్వామ్యం' అనే పదానికి వచ్చినంత పవిత్రత మరే రాజకీయ సిద్ధాంతానికీ రాలేదు. వర్తమాన ప్రపంచంలో ప్రతి ప్రభుత్వం తనను 'ప్రజాస్వామ్య' ప్రభుత్వంగానే ప్రకటించుకుంటోంది. ప్రతి యుద్ధం, ప్రతి ఆర్థిక విధానం, ప్రతి చట్టం-- ప్రజాస్వామ్యం పేరుతోనే సాగుతున్నాయి. ఇరాన్ మీద యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాడిన రాజకీయ ఆయుధం 'పాలనమార్పు'. అంటే, ఇరాన్‌లో నియంతృత్వాన్ని అంతంచేసి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతామని నమ్మబలికాడు. ఆ మంత్రం ప్రభావవంతంగా పనిచేసింది. ఆ దెబ్బకు ఇరాన్ మీద అమెరికా--ఇజ్రాయెల్‌ల జంటదాడిని ఖండించడానికి కూడ అనేక దేశాలు జంకాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామంటే హజార్ ఖూన్ మాఫ్! కానీ, అత్యంత ముఖ్యమైన ప్రశ్న ఇక్కడే ఎదురవుతుంది. ప్రజాస్వామ్యం నిజంగా ప్రజల పాలనేనా? లేక ప్రజల పేరుతో నడిచే ఇతరుల అధికార వ్యవస్థనా?

మార్క్సిస్టులకు సాంప్రదాయంగా ప్రజాస్వామ్యం మీద ఎలాగూ నమ్మకం వుండదు. పెట్టుబడీదారీ వ్యవస్థ తనకు అనుకూలమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రూపొందించుకుందన్నారు కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగిల్స్ ముక్తకంఠంతో. అంచేత వాళ్ళ మీద ప్రజాస్వామ్య మంత్రం ప్రభావం చూపదు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ముఖ్యంగా ముస్సోలినీ -- హిట్లర్ల ఫాసిస్టు, నాజీయిస్టు నియంతృత్వాలను చూసిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం మీద వ్యామోహం ప్రమాదకరంగా పెరిగింది. ఈ 'పవిత్ర మాయాజాలా'న్ని ఛేధించడానికి ప్రయత్నించినవాళ్లలో ప్రముఖ రాజనీతి శాస్త్రజ్ఞుడు జాన్ డన్న్ ఒకడు. 'ప్రజాస్వామ్యపు మాయజాలం ఛేదింపు' అనే పుస్తకంలో అనేక దేశాల్లో క్రూరమైన నియంతృత్వమే ప్రజాస్వామ్యం ముసుగులో కొనసాగుతున్న తీరును అతను విశ్లేషించాడు.

అనేక దేశాల్లో క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతున్నాయి. చట్టసభలు నడుస్తున్నాయి. అనేక చట్టాలు మెజారిటీ సభ్యుల ఆమోదం పొందుతున్నాయి. ప్రతిపక్షాలు కూడా సభలు సమావేశాలు నిర్వహించి తమ విధానాలను ప్రకటిస్తున్నాయి, అధికార పార్టీలను ఘాటుగా విమర్శిస్తున్నాయి. ఎన్నికల్లో కొన్నిచోట్ల అధికార పార్టీ ఓటమిపాలై ప్రతిపక్ష పార్టీ అధికారాన్ని చేపడుతోంది. ఇన్ని జరిగినా, ప్రజాస్వామ్యానికి నిఘంటువుల్లో అర్థం చెప్పినట్టు సమాజంలో జరుగుతోందా? తమ జీవితాలను తాము అనుకున్నట్టు మార్చుకునే అధికారం నిజంగా ప్రజల చేతుల్లో ఉంటోందా?

జాన్ డన్న్ వాదన ప్రకారం ప్రజాస్వామ్యం ఇప్పుడు ఒక రాజకీయ మత్తుమందుగా మారిపోయింది. ఎన్నికలు జరుగుతున్నాయనే కారణంతో ప్రజలు తమకు అధికారం ఉందని భావిస్తున్నారు. కానీ అసలు అధికార నిర్మాణాలు మాత్రం కార్పొరేట్ శక్తులు, మీడియా సామ్రాజ్యాలు, అంతర్జాతీయ పెట్టుబడి, భద్రతా వ్యవస్థల చేతుల్లోకి జారిపోతున్నాయి. ఇదే ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు అంతర్గత విషాదం.

భారత రాజకీయ వ్యవస్థను గమనిస్తే ఈ వైరుధ్యాలు ఇంకా స్పష్టంగా కనిపిస్తాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భారత్‌ను చాలామంది ప్రశంసిస్తారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్లమంది ఓటింగులో పాల్గొన్నారు. వీరిలో 31 కోట్లమంది మహిళలు. ఈ అంకెల్ని చూస్తే ప్రపంచం నివ్వెరపోవాల్సిందే. అయితే, కులాధిపత్యం, ధన ప్రభావం, ఎన్నికల అవినీతి, మీడియా మానిప్యులేషన్, రాజకీయ నేరీకరణ, రాజకీయ మతీకరణ వగయిరాలన్నీ కలిసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. 'సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడదు' అని బీఆర్ అంబేడ్కర్ చాలాసార్లు హెచ్చరించారు. ఇటీవల ఐదు రాష్ట్రాల్లోని 824 శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ వీటిల్లో ఒక్క సీటు కూడా ముస్లింలకు కేటాయించలేదు. సాక్షాత్తు ప్రధానమంత్రి స్థాయి నాయకులు ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని సాగించి హిందూ ఓట్లను ఆకర్షించడానికి ప్రయత్నించారు. బీజేపీకి ఓటు వేయనివారినీ, విపక్షాలకు మద్దతు తెలిపేవారినీ ఎన్నికల సంఘం ఏకంగా ఓటర్ల జాబితా నుండి తొలగించిందని విపక్షాలు అనేకసార్లు ఆరోపణలు చేశాయి. ఆ ఆరోపణలకు తగినట్టుగా, నిన్నటివరకు వెస్ట్ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా పనిచేసిన మనోజ్‌కుమార్ అగర్వాల్‌ను ఆ రాష్ట్రానికి చీఫ్ సెక్రటరీగా నియమించారు. ఆ రాష్ట్రానికి స్పెషల్ ఎలక్షన్ అబ్జర్వర్‌గా వున్న డాక్టర్ సుబ్రతా గుప్తాను ముఖ్యమంత్రికి ముఖ్య సలహాదారుగా నియమించారు.

యుక్త వయస్సు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, ప్రతి ఓటుకూ సమాన విలువ అని రాజ్యాంగం అంటే చాలామంది చాలాకాలం మైమరచిపోయారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సమాన ఓటు హక్కు ఇవ్వగలదు, కానీ సమాన శక్తి ఇవ్వదు అని తెలుసుకోవడానికి చాలా కాలం పట్టింది. ఈ హెచ్చరిక ఇప్పుడు మరింత సత్యంగా కనిపిస్తోంది. ఎన్నికల ప్రజాస్వామ్యం కొనసాగుతోంది. కానీ సామాజిక అసమానతలు మరింత బలపడుతున్నాయి. రాజకీయ పార్టీలు ప్రజా ఉద్యమాల కంటే ఎన్నికల యంత్రాలుగా మారుతున్నాయి. పౌరులు క్రమంగా ఓటు బ్యాంకులుగా, డేటా యూనిట్లుగా మారుతున్నారు.

ఇక పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నిజంగా ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందా? అనే ప్రశ్న కీలకమైనది. ప్రజలు ఐదేళ్లకోసారి ఓటు వేస్తారు. కానీ ఆ తర్వాత జరిగే వేలాది నిర్ణయాలన్నీ కార్పొరేట్ల అవసరాలు, లాబీయింగ్, రహస్య ఒప్పందాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ఒత్తిళ్ళు, మీడియా ప్రచార యుద్ధాలు, రాజ్యాంగ వ్యవస్థల కుమ్మక్కు వగయిరాల ఆధారంగా రూపుదిద్దుకుంటాయి. వీటికి అంతిమంగా 'ప్రజాస్వామ్య నిర్ణయం' అనే ముద్ర వేస్తే చాలు అది పవిత్రం అయిపోతుంది. ఇది ప్రజాస్వామ్యమా? లేక ప్రజాస్వామ్యం పేరుతో నడిచే వ్యవస్థీకృత రాజకీయ మాయా?.

ఎన్నికైన ప్రభుత్వాలు తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల నిర్ణయమని భావించడం ఎంత ప్రమాదకరమో ప్రపంచం ఇరాక్ యుద్ధంలో చూసింది.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆపేది లేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం



**సమయం ప్రతినిధి హైదరాబాద్ :** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో సచివాలయం లోని వారి కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు , ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని వారు మంత్రిగారిని కోరారు. ప్రాజెక్టు చరిత్రాత్మక ప్రాధాన్యతను వివరించి, దీని ద్వారా జిల్లాలో నీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు మిగిలిన నిధులను కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రాజెక్టు పూర్తి కావడానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూసేకరణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుపై ఎప్పటికప్పుడు సమగ్ర సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు. పాలమూరు ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకమని, రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. పదిహేను రోజుల్లోగా ఉమ్మడి జిల్లాకు వస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి , ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి,రాజేష్ రెడ్డిలి , వీర్లపల్లి శంకర్, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్‌కు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** సంస్కృతి, వారసత్వ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవకాశాలు కల్పించడంలో ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంటాక్ (INTACH) మహబూబ్‌నగర్ చాప్టర్ సభ్యులు కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలుసుకుని చాప్టర్ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్‌కు ప్రధాన పరిరక్షకురాలిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ పరిరక్షణలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమని, ఈ అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఇంటాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ కన్వీనర్ డా. టి. నాగేందర్ స్వామి సంస్థ లక్ష్యాలు, కార్యక్రమాలు, వారసత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. కో-కన్వీనర్ చంద్రకుమార్, అదనపు కో-కన్వీనర్ వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న వివిధ పోటీలు, విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం నూతనంగా సభ్యత్వం పొందిన సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఇంటాక్ ఢిల్లీ నిర్వహించిన "సెలబ్రేటింగ్ ఇండియా" జాతీయ పోస్టర్ పోటీలలో ప్రాంతీయ, చాప్టర్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రియల్ ఎస్టేట్ లో పుష్పరాజ్...

హైదరాబాద్ : ఆయన ఒకప్పుడు కలెక్టర్ గా పని చేశారు. తన తెలివితేటలతో భారీగా భూములు సంపాదించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతంలో విపరీతంగా భూములు కొన్నారు. ఆ భూములు ఇప్పుడు వేలకోట్ల ఆస్తులు అయ్యాయి. కలెక్టర్ గా ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రికి ఆయన పాదాభివందనం కూడా చేశారు. కలెక్టర్ ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఓ రాజకీయ పార్టీలో చేరారు. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్సీగా పనిచేస్తున్నారు.ఇప్పుడు ఆయన చేతిలో ఎన్నో కీలకమైన ప్రాజెక్టులు ఉన్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ దగ్గర ఉన్న ఓ కాస్ట్లీ ప్రాంతంలో ఎకరం భూమిని ఆయన ఏకంగా 100 కోట్లు పెట్టి కొన్నారు. ఇటువంటి కోట్లు ఆయనకు లెక్క కావు. లెక్కలోకి కూడా రావు. ఇప్పుడు ఏకంగా ఆయన దాదాపు పదికి మించిన ప్రాజెక్టులను చేతుల్లో పెట్టుకున్నారు. తెల్లాపూర్ ప్రాంతంలో 13 ఎకరాల విస్తీర్ణంలో అపార్ట్మెంట్ నిర్మించారు. ఇందులో 1500 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి.

**BEFORE THE HON'BLE CHIT REGISTRAR / ARBITRATOR R.R.DISTRICT: AT PRASHANTH NAGAR.**
**Dispute No.308 of 2025**

Between:
M/s. Sreeharipriya Chits (MIG) Pvt. Ltd.
DISPUTANT

**AND**

Sri.B.Mruthunjaya Babu & Others
To,
1. Sri.B.Mruthunjaya Babu, S/o.late B.Prabhakar, Aged about 44 Years, R/o. HIG-98, Annamayya Enclave, BHEL, R.C.Puram, Hyderabad-502032.
2. Sri.P.Vinod Kumar, S/o.Lingaiah, Aged about 40 Years, R/o. R.C.Puram, Hyderabad-502032.
3. Sri.Y.Mahesh, S/o.Y.Mahender, Aged about 40 Years,R/o.Q.No.663/A, BHEL Township, R.C.Puram, Hyderabad-502032.
4. Sri.B.Raju, S/o.B.Narasaiah, Aged about 46 Years,R/o. New MIG-4202, Vidyuth Nagar, BHEL, R.C.Puram, Hyderabad-502032.

Please take notice that the Disputant herein has filed a Dispute for recovery of money against all of you before the above said Hon'ble Registrar of Chits/Arbitrator. The above said case stands posted to 09-06-2026 for your appearance. Hence make it convenient to be present on the said date by 11.30A.M., before the above said Hon'ble Registrar of Chits/Arbitrator, R.R.District West, II Floor, Sony Complex, Prashanth Nagar, I.E., Kukatkpally-500072, failing which the Dispute/Case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE DISTRICT REGISTRAR, R.R.DISTRICT)

**P.SUBBA REDDY**
Advocate.
Flat No.301, III Floor, Plot Nos.8,9&10,
Road No.1, Sri Chakra Residency,
Maruthi Hills Colony, Ameenpur Mandal &
Municipality, Sanga Reddy District-502032

**BEFORE THE HON'BLE CHIT REGISTRAR / ARBITRATOR R.R.DISTRICT: AT PRASHANTH NAGAR.**
**Dispute No.307 of 2025**

Between:
M/s. Sreeharipriya Chits (MIG) Pvt. Ltd.
DISPUTANT

**AND**

Sri.B.Mruthunjaya Babu & Others
To,
Sri.B.Mruthunjaya Babu, S/o.late B.Prabhakar, Aged about 44 Years, R/o. HIG-98, Annamayya Enclave, BHEL, R.C.Puram, Hyderabad-502032.
2. Sri.Y.Mahesh, S/o.Y.Mahender, Aged about 40 Years,R/o.Q.No.663/A, BHEL Township, R.C.Puram, Hyderabad-502032.
3. Sri.B.Bala Raju, S/o.B.Mallaiah, Aged about 49 Years,R/o. H.No.1-25/C, Bapu Nagar, Serilingampally, Hyderabad-500019.
4. Sri.B.Raju, S/o.B.Narasaiah, Aged about 46 Years,R/o. New MIG-4202, Vidyuth Nagar, BHEL, R.C.Puram, Hyderabad-502032.

Please take notice that the Disputant herein has filed a Dispute for recovery of money against all of you before the above said Hon'ble Registrar of Chits/Arbitrator. The above said case stands posted to 09-06-2026 for your appearance. Hence make it convenient to be present on the said date by 11.30A.M., before the above said Hon'ble Registrar of Chits/Arbitrator, R.R.District West, II Floor, Sony Complex, Prashanth Nagar, I.E., Kukatkpally-500072, failing which the Dispute/Case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE DISTRICT REGISTRAR, R.R.DISTRICT)

**P.SUBBA REDDY**
Advocate.
Flat No.301, III Floor, Plot Nos.8,9&10,
Road No.1, Sri Chakra Residency,
Maruthi Hills Colony, Ameenpur Mandal &
Municipality, Sanga Reddy District-502032

## ట్రాన్స్ ఫర్ చేసిన అరగంటలోనే రివర్స్...

హైదరాబాద్ : శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన, ప్రతిష్టాత్మకమైన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఇప్పుడు బదిలీల గందరగోళంలో కొట్టుమిట్టాడు తోంది. పరిపాలనాపరమైన సమన్వయ లోపమో, లేక అంతర్గత ఒత్తిళ్లకు తలొగ్గడమో తెలియదు కానీ, ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాలు పోలీస్ శాఖలోనే తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కాగితాలపై బదిలీల ఫైళ్లు పరుగులు పెడుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం స్టేషన్లు వెల వెలబోతున్నాయి. ఫలితంగా సిబ్బంది కొరతతో ఐటీ కారిడార్లో పోలీసింగ్ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మే 2న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒకేసారి 65 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా ఇలాంటి భారీ బదిలీల వెనుక వారం రోజుల పాటు తీవ్రస్థాయిలో కసరత్తు జరుగుతుంది. కానీ, ఏమైందో ఏమో తెలీదు కానీ.. ఉత్తర్వులు వెలువడిన కొద్ది గంటల్లోనే ఆ ఆర్డర్లను నిలిపివేస్తూ (హోల్డ్లో పెడుతూ) మరో ఆదేశం రావడం డిపార్ట్మెంట్లో కలకలం రేపింది. ఆర్డర్ వచ్చింది.. సీట్ మారుతుందనుకునే లోపే బ్రేక్ పడింది' అంటూ ఇన్స్పెక్టర్లు సైతం తలలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈ వెనకడుగు వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అంతర్గత వ్యూహాత్మక లోపాలు ఉన్నాయా? అనే చర్చ జోరుగా సాగుతోంది.ఇన్స్పెక్టర్ల బదిలీల వ్యవహారం ఒక కొలిక్కి రాకముందే.. కమిషనరేట్ పరిధిలోని 32 మంది సబ్‌ఇన్స్పెక్టర్లను (ఎస్ఐలను) జోన్-6 చార్మినార్కు సరెండర్ చేస్తూ హుటాహుటిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. పైగా, ఆర్డర్లు వచ్చిన వెంటనే వారందరినీ రిలీవ్ చేయడంతో వారంతా కొత్త ప్రాంతాల్లో రిపోర్ట్ చేయడానికి వెళ్ళిపోయారు. దీనికి బదులుగా హైదరాబాద్ సిటీ నుంచి మరో 32 మంది ఎస్ఐలను సైబరాబాద్కు కేటాయించాలనే ప్రతిపాదనలు అయితే సిద్ధం చేశారు కానీ, వారు క్షేత్రస్థాయిలో విధుల్లో చేరడానికి ఇంకా ముహూర్తం కుదరలేదు. వెళ్ళిన వారు వెళ్ళిపోయారు.. రావాల్సిన వారు రాలేదు. మధ్యలో స్టేషన్లలో ఉన్న సీట్లు ఖాళీగా ఉండిపోయాయి. దీనివల్ల మిగిలిన సిబ్బందిపై పనిభారం రెట్టింపు అయ్యింది.

# పోరుబాట చేపడితే ప్రజలే మిమ్మల్ని నిలదీస్తారు

## టిఆర్ఎస్కు మంత్రి శ్రీహరి హెచ్చరిక






(సమయం ప్రతినిధి హైదరాబాద్) : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పై సి ఎల్ పి లో మంత్రులు , ఎమ్మెల్యే ల ప్రెస్ మీట్ లో మంత్రి వాకిటి శ్రీహరి పాలమూరు ప్రాజెక్టుల తీరుపై టిఆర్ఎస్ ప్రకటనను ఉటంకిస్తూ మంత్ర శ్రీహరి చేసిన వ్యాఖ్యలు వివరాలు ఇలా ఉన్నాయి.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను అద్భుతంగా చేస్తామని గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పింది.మీ మాటలకు పాలమూరు ప్రజలు మోసపోారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ఒక్క మోటార్ బిగిస్తే మొత్తం అయిపోయినట్లా? 21 ప్యాకేజీలతో జీవో ఇచ్చి 18 ప్యాకేజీలతో సరిపెట్టారు. భ్రమల నుండి ప్రతిపక్ష నేతలు బయటికి రావాలి.మీరు పోరు బాట కాదు కదా పొర్లు దండాలు పెట్టినా ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితి లేదు.కృష్ణా నది ప్రారంభం అయ్యేది మా మక్తల్ లోనే పక్కన ఉన్న 12 కిలోమీటర్ల నుండి తెచ్చే నీటిని 300 కిలోమీటర్ లు తిప్పి తెస్తామన్నారు.గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా మీకు కనువిప్పు కలగలేదని ఆనాడు పాలమూరు ప్రాజెక్ట్ కు డబ్బులు ఇవ్వకుంటే అప్పుడున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అడగలేదన్నారు.ఈ దేశంలో రాష్ట్రంలో ప్రాజెక్ట్ లు కట్టిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రాజెక్ట్ ల పేరుతో బీ ఆర్ ఎస్ నేతలు డబ్బులు దండుకున్నారు.ప్రజల విశ్వాసం మీరు కోల్పోయారు.పాలమూరు పేరు వాడుకొని మీరు ఆనాడు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పాలమూరు ప్రజల విశ్వాసంకోల్పోయి అధికారం పోగొట్టుకున్నారు.మేము వచ్చాక 4 పంపులు బిగించాము.భూ నిర్వాసితులకు ఇప్పటికీ నష్ట పరిహారం ఇవ్వలేదు.రైతు ఈ దేశానికి వెన్నెముక మీరు పోరు బాట చేస్తే పాలమూరు ప్రజలు మిమ్మలను నీలదీయడానికి సిద్ధంగా ఉన్నారు. పాలమూరు ప్రజలు అమాయకులు కానీ అవివేకులు కారన్నారు. పాలమూరు రంగారెడ్డిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మా సహచర ఎమ్మెల్యే లు పాలమూరు ప్రాజెక్ట్ పై చర్చకు ఎక్కడైనా సిద్ధం.ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

## క్రీడలకు ప్రాధాన్యత: కలెక్టర్




(సమయం ప్రతినిధి వనపర్తి): వనపర్తి జిల్లా క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ, క్రీడలు మరియు క్రీడాకారుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాల సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో 2కే రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు.

## ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి RDOకు కాంగ్రెస్ నేతల వినతి



నారాయణ పేట : మాగనూరు మండలంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ నారాయణపేట RDO కి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. మాగనూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు

1.డిప్యూటీ తాసిల్దార్,
2.రెవెన్యూ ఇన్స్పెక్టర్ ( Ri) 3 సీనియర్ అసిస్టెంట్,
4. సర్వేర్..

కాలి పోస్టులను భర్తీ చేయాలని ఆర్డీవోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా మాగనూర్ & కృష్ణ మండలాలలో కొత్తగా రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ఆర్డీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,మక్తల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివరామి రెడ్డి పాల్గొని వినతిపత్రం అందజేయడం జరిగింది.

## హైడ్రాపై హోంశాఖకు ఫిర్యాదులు

హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న 'హైడ్రా' కార్యకలాపాలు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ హైడ్రా ముందుకు వెళ్తోందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని సీయోట్ మారుతీ హిల్స్ కాలనీలో కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారని కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరోపించింది.బషీర్‌బాగ్‌లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 1990–92 మధ్య ప్రైవేటు పట్టా భూములను కొనుగోలు చేసి, అన్ని అనుమతులతో కాలనీని అభివృద్ధి చేశామని తెలిపారు. అయితే, 2016లో ఎఫ్‌టీఎల్ పరిధిని తప్పుగా చూపడం వల్ల 86 మంది ప్లాట్ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. ఈ విషయంలో జనవరి 5న హైకోర్టు ఎటువంటి తవ్వకాలు చేపట్టవద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, హైడ్రా వాటిని లెక్కచేయకుండా పనులు కొనసాగిస్తోందని వారు పేర్కొన్నారు.మరోవైపు, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు అందింది. సివిల్ సర్వీస్ నిబంధనలు–1968ని కమిషనర్ ఉల్లంఘించారని బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి రాకేశ్‌కుమార్ సింగ్‌కు ఫిర్యాదు చేశారు.

# టూరిజం వారోత్సవాలలో భాగంగా కృష్ణానది తీరంలో రత్నగిరి ఫౌండేషన్ విద్యార్థినులకు టూరిజం పై అవగహన

**జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ**


**కార్యక్రమంలో పాల్గొన్న సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి**





(సమయం ప్రతినిధి కొల్లాపూర్) : 99 రోజుల ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సోమశిల క్షేత్రంలోని కృష్ణానది తీరంలో లిజిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో రత్నగిరి ఫౌండేషన్ విద్యార్థినులకు మరియు పర్యాటకులకు టూరిజం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మాట్లాడుతూ సోమశిల పరిసరాల్లో టూరిజం పరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సోమశిల – సిద్దేశ్వరం కేబుల్ వంతెన నిర్మాణం తో రెండు తెలుగు రాష్ట్రాలకు రాకపోకలు సులభతరం అవుతాయాని, మల్లేశ్వరం ఐల్యాండ్ లో కాటేజ్ ల నిర్మాణంతో రాబోయే కాలంలో టూరిస్ట్ ల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, అదే విధంగా సోమశిల,సంగమేశ్వరం లాంటి అధ్యాత్మిక ప్రదేశాలతో టూరిజం పరంగా జరిగిన అభివృద్ధి ని రత్నగిరి ఫౌండేషన్ విద్యార్థినిలకు పర్యాటకులకు తెలియజేస్తూ టూరిజం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి ,ఉప సర్పంచ్ ఖాదర్ పాషా , మాజీ సర్పంచ్ బింగి మద్దిలేటి , టూరిస్ట్ పోలీస్ లు ఎం.శివ శంకర్ , ఏస్ శివ శంకర్, టూరిజం సిబ్బంద్ది చిన్న , శివ ,వినోద్ , దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ షాపులు బంద్




హైదరాబాద్ ::తెలంగాణ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (DCA) డైరెక్టర్ జనరల్ శ్రీ అవినాష్ మహంతి, ఐపీఎస్ రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై, రేపు మే 20న జరగనున్న ఆల్ ఇండియా కెమిస్ట్స్ బంద్ సందర్భంగా ప్రజలకు అత్యవసర మందుల అందుబాటు పై చర్చించారు. ఈ సందర్భంగా అమ్మ ఫార్మసీ ఫౌండర్ తుప్పరి కుమార్ (పార్మసిస్ట్) మాట్లాడుతూ హాస్పిటల్ ఫార్మసిస్, మెడికల్ షాపులు బంద్‌లో పాల్గొన్నప్పటికీ, ఆయా షాపుల యజమానులు లేదా ఫార్మసిస్టులు లేదా కెమిస్టులు అక్కడే అందుబాటులో ఉండి, అవసరమైన అత్యవసర మందులను పేషెంట్లకు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత హాస్పిటల్ మెడికల్ షాపులను సంప్రదించి మందులు పొందవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే రిటైల్ ఫార్మసీ రంగానికి సంబంధించిన ఇతర సమస్యలపై కూడా విస్తృతంగా చర్చ జరిపి మన సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలో వాటికి తగిన చర్యలు తీసుకోవాలి ఎందుకంటే వ్యాపార రంగంలో అందరూ మధ్యతరగతికి వ్యవస్థకు చెందిన వారే, అదేవిధంగా మెడికల్ ఏజెన్సీలలో చాలామందికి ఆర్ఎంపి లకు మందులను విక్రయించడం జరుగుతుంది. ఆర్ఎంపీలు ఎలాంటి లైసెన్సీలు లేకుండా ఎలాంటి అర్హతలు లేకుండా ఒక మెడికల్ షాప్ లో ఏ విధంగా అయితే విక్రయిస్తున్నాము అదేవిధంగా లైసెన్సీలు లేకుండా అర్హతలు లేకుండా విచ్చలవిడిగా మందులను విక్రయిస్తున్నారు. కాబట్టి దీని మీద ఖచ్చితంగా మనము మన అసోసియేషన్ ద్వారా కఠినమైన నిర్ణయాలు ప్రభుత్వానికి చేరవేయాల్సిన అవసరం ఎంతో ఉంది కాబట్టి దీనిని ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా ఆలోచన చేసి కెమిస్ట్రీలకు మరియు ఫార్మసిస్టులకు వారి హక్కులకు భంగం కలగకుండా వారి యొక్క జీవితాలను సక్రమమైన మార్గంలో వ్యాపార రంగంలో కొనసాగించే దిశగా నిర్ణయం తీసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటున్న తమ్ముళ్లు...

గుంటూరు : ఒక్క 'ఛాన్స్'– ఈ మాట ఏపీ ప్రజలకు కొత్తకాదు. నాయకులకు కూడా కొత్తకాదు. అయితే.. ఇప్పుడు ఈ మాట క్షేత్రస్థాయినాయకుల నోటి నుంచి వినిపిస్తోంది. పదవులు దక్కని వారు కూటమి పార్టీల్లో చాలా మంది ఉన్నారు. వారంతా ఒక్క ఛాన్స్ కోసం వేచి చూస్తున్నారు. మరో 1000కిపైగా పోస్టులను భర్తీ చేయాల్సి ఉందని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రి వర్గంపై ఆశలు పెట్టుకున్న టీడీపీ సీనియర్లు కూడా వేచి చూస్తున్నారు. ఇక, వైసీపీ విషయానికి వస్తే.. పార్టీ పరంగా పుంజుకుంటుందో లేదో వారు అంచనాలు వేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కూడా పార్టీ పుంజుకునే పరిస్థితి లేకపోతే.. ఎవరిక వారు సొంత దారులు వెతుక్కు నేందుకు తమ ఛాన్స్ తాము చూసుకునేందుకు రెడీ అవుతున్నారు. ఇలాంటి వారిలో ఎక్కువ మంది జనసేనపైనే ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది.

# రోడెక్కిన వనపర్తి రైతన్నలు





**వరి ధాన్యం బస్తాలకి రోడ్డుపై నిప్పు...**
**45 రోజులైన కొనుగోలు చేయడం లేదు...**
**రోడ్డుపై బైఠాయించిన రాజపేట రైతులు...**
**కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి....**

**(సమయం ప్రతినిధి వనపర్తి) :** వనపర్తి జిల్లాలో ఎక్కడ చూసినా వరి ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయి. రైతుల ధాన్యం అమ్ముకోవడానికి మార్కెట్ యాడ్ తో పాటు కొనుగోలు సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తూ ఎన్నో కష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం విషయంలో తన మొండివైఖరిని విడలని రైతులు కోరుతున్నారు. వనపర్తి మండలం రాజపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని వనపర్తి నుండి కొత్తకోటకు వెళ్లే రోడ్డుపై వరి ధాన్యం పోసి ధాన్యానికి నిప్పు పెట్టి ధర్నా నిర్వహించిన రైతులు... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు అవుతున్నా ఒక్క బస్తా తూకం చేయడం లేదని రైతులు కన్నెర్ర చేశారు... అనంతరం రాజపేట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వరి ధాన్యం బస్తాలను రోడ్డు పైకి తీసుకొచ్చి రోడ్డుకు అడ్డంగా వేసి ఖాళీ బస్తాలకు నిప్పంటించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ రాస్తరోకోలో సింగల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఉప సర్పంచ్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జయరాములు, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాధవ రెడ్డి, రైతులు తిరుపతయ్య, తెలుగు నారాయణ, మెహాన్ రెడ్డి, సత్యా రెడ్డి, శంకర్ రెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన నూతన అదనపు ఎస్పీ

### ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పోలీసుశాఖకు మరింత బలం చేకూర్చాలని ఆకాంక్ష



**(సమయం ప్రతినిధి వనపర్తి) :** వనపర్తి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకొని మంగళవారం తిరిగి విధుల్లో చేరిన సందర్భంగా, అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో యువ ఐపీఎస్ అధికారిగా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకమని తెలిపారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత, విధుల పట్ల కర్తవ్యనిష్ఠ, సమర్థ నాయకత్వ లక్షణాలతో జిల్లా పోలీసు శాఖకు మరింత బలాన్ని చేకూరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రేటర్ ఎన్నికలకు గులాబీ ప్లాన్

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, భాగ్యనగర రాజకీయం అప్పుడే వేడెక్కింది. జీహెచ్ఎంసీ పీఠంపై మరోసారి గులాబీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అధిక స్థానాలను సాధించి తన పట్టును నిరూపించుకున్న బీఆర్ఎస్, అదే జోష్‌తో మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగేందుకు సమాయత్తమవుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, ఓటర్ల జాబితా సవరణ నుంచి సభ్యత్వ నమోదు వరకు ప్రతి అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటూ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, తమ పార్టీ సానుభూతిపరులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతు కాకుండా బీఆర్ఎస్ పకడ్బందీ చర్యలు చేపట్టింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై పార్టీ శ్రేణులను పూర్తిగా అలర్ట్ చేసింది. ఈ నెల 25 నుంచి ఈ ప్రక్రియ రాష్ట్రంలో ప్రారంభం కానుండటంతో, ప్రతి డివిజన్, పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కేటీఆర్ ఆదేశించారు. అయితే, ఈ ప్రక్రియను మానిటరింగ్ చేసేందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల లిస్ట్ ఇవ్వాలని అధిష్టానం ఆదేశించగా, మొత్తం 119 నియోజకవర్గాల్లో 38 నియోజకవర్గాల నుంచి ఇంకా లిస్ట్ అందకపోవడంపై ఇటీవల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న కేటీఆర్.. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. గులాబీ క్యాడర్ బలంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, అర్హులైన ఓటర్ల వద్ద అవసరమైన అర్హత పత్రాలు ఉండేలా చూసే బాధ్యతను ఈ బీఎల్ఏలకు అప్పగించారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. గతంలో వరుసగా రెండు సార్లు గ్రేటర్ మేయర్ పీఠాన్ని కూడా దక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల ఈ జిల్లాల్లోని ఓటర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యే అవకాశం ఉందని భావించి, ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంకుపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది.

## ప్రాజెక్టులు పూర్తి చేస్తాం- ప్రజలకు అంకితం చేస్తాం ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

(సమయం ప్రతినిధి మహబూబ్నగర్) : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధుల ప్రెస్ మీట్ లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాటల వివరాలు ఇలా ఉన్నాయి.
"నేను ఇంట్లో పడ్డా .. మీకేం అయింది..? ఎందుకు రోడ్ల మీదికి రావడం లేదు..?" అని కేసీఆర్ తమ నాయకులనే తిట్టడంతోనే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెడుతున్నారు.
పాలమూరు ప్రాజెక్టును తామే బొందపెట్టి.. ఇప్పుడు అదే ప్రాజెక్టు పేరుతో ప్రజల్లోకి వచ్చి "మేమింకా రాజకీయాల్లో ఉన్నాం" అని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తున్నారు.
కేసీఆర్ మాయమాటలు, మోసాలను మహబూబ్‌నగర్ ప్రజలు నమ్మలేరు... అందుకే 14 నియోజకవర్గాల్లో 12 చోట్ల కాంగ్రెస్ పార్టీని గెలిపించి స్పష్టమైన తీర్పు ఇచ్చారు.
కాంగ్రెస్ పార్టీకి కుట్రలు, కుతంత్రాలు తెలియవు.. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలతో, నాయకులతో చర్చించి పారదర్శకంగా ముందుకు వెళ్తాం.
పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిన విషయం తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు.
తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నీళ్లను పదవుల కోసం తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ .
తెలంగాణకు ఇప్పుడు రక్షణ కవచంగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీ.



బీఆర్ఎస్ హయాంలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు.. కానీ మేము 70–80 ఏళ్లు నిటారుగా నిలిచే నాణ్యమైన ప్రాజెక్టులను నిర్మించి చూపిస్తాం.
అధికారంలో ఉన్నాం కాబట్టి పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు.
ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు , వీర్లపల్లి శంకర్ , కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## సమ సమాజం, సోషలిజం సాధించడమే సుందరయ్యకు ఘనమైన నివాళి..!





**సిపిఎం రాష్ట్ర నేత కామ్రేడ్ పిట్టల రవి**

**(సమయం ప్రతినిధి కొల్లాపూర్):** సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు "కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య" "41వ వర్ధంతి"ని సిపిఎం ఉమ్మడి వీపనగండ్ల మండలం కమిటీ ఆధ్వర్యంలో "గోపల్ దీన్నే గ్రామం"లో పార్టీ సభ్యుల మండల స్థాయి "రాజకీయ శిక్షణ తరగతుల" సందర్భంగా నిర్వహించడం జరిగింది. అనంతరం "మతం- మతోన్మాదం" పై పార్టీ సభ్యులకు సిపిఎం రాష్ట్ర నేత కామ్రేడ్ పిట్టల రవి క్లాసును బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య,మహబూబ్ బాషా,రవి ప్రసాద్,మండల నాయకులు ఆది, వెంకటేష్, గోపల్ దిన్నె గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత,మండల నాయకులు వి.కృష్ణయ్య, బాలగౌడ్,LIC వెంకటస్వామి,నిరంజన్,శేఖర్ రెడ్డి, ఖాజా హుస్సేన్,రేవతమ్మ, ముత్యాలు, PNM జిల్లా కార్యదర్శి శివ,వార్డు సభ్యులు చంద్రయ్య,పద్మ,ఆశన్, వెంకటేశ్వర గౌడ్,రాముడు,నరసింహ,భాస్కర్,లక్ష్మి,రాణి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఓ సంకరజాతి పార్టీ 2029లో మళ్లీ వచ్చేది కాంగ్రెస్సే

### నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాస్ నేత

సమయం ప్రతినిధి, నల్లగొండ : బీఆర్ఎస్ పార్టీపై నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్నా కైలాస్ నేత నిప్పులు చెరిగారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేవంలో ఆయన మాట్లాడారు. సోమవారం నల్లగొండ కలెక్టరేట్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన నిరసన కార్యక్రమంపై కైలాస్ నేత మండిపడ్డారు. అది రైతు సభ కాదని, 'రైతు హంతకుల సభ' అని అభివర్ణించారు. గత పదేళ్ల కాలంలో రైతులను నట్టేట ముంచి, మోసం చేసిన బీఆర్ఎస్ నేతలు కేవలం తమ ఖజానాలను మాత్రమే నింపుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో రైతులను నమ్మించి మోసం చేశారని, నాటి ప్రభుత్వ నిర్ణయాల వల్ల జరిగిన రైతుల ఆత్మహత్యలు, ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన ఘోర కలికాల్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. వరి వేస్తే ఉరి అన్న నాటి పాలకుల మాటలు నేటికీ రైతుల గుండెల్లో గాయాలుగా మిగిలిపోయాయని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పేరుతో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు మిల్లర్లతో కుమ్మక్కై కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని కైలాస్ నేత ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు అప్పట్లో కేసీఆర్ మద్దతిచ్చారని, బీఆర్ఎస్ పార్టీలో బీజేపీ బ్రీడ్ ఉందన్నారు. బీఆర్ఎస్‌ను రియల్ ఎస్టేట్, ఇసుక, భూ దోపిడీదారుల సంకరజాతి పార్టీగా ఆయన అభివర్ణించారు. ఫామ్ హౌస్ రాజకీయాలకే పరిమితమైన ఆ పార్టీ భవిష్యత్తు ముగిసిపోయిందని, ఇకపై ఆ పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాబోదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను కైలాస్ నేత తీవ్రంగా ఖండించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయ స్థాయి, వ్యక్తిత్వం ముందు బీఆర్ఎస్ నేతలు ఎందుకూ సరిపోరని కౌంటర్ అటాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక జిల్లాలో గతంలో జరిగిన అక్రమాలకు, దోపిడీలకు పూర్తిగా చెక్ పడిందని డీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుండటంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, క్వింటా ధాన్యానికి రూ. 500 బోనస్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు ప్రభుత్వం' అని నిరూపించుకుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇదే ప్రజాదరణతో 2029లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యాల రవీందర్ రెడ్డి, బోడ స్వామి, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, మధగోని వెంకన్న, వావిళ్ళ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతిశీల భావజాలంతోనే సమస్యల పరిష్కారం సాధ్యం





**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**
**సీఎం ప్రజావాణి ఇంచార్జ్,**
**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**
**ఆదిలాబాద్ జిల్లా ప్రజావాణి పైలెట్**
**ప్రాజెక్టు నివేదిక ఆవిష్కరణ**

**సమయం ప్రతినిధి ఆదిలాబాద్ :** ప్రగతిశీల భావజాలం ఉంటే ప్రజావాణికి వచ్చే సమస్యల మూలాలు అర్థమై వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.లిమంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఆదిలాబాద్ జిల్లాలో ప్రజావాణి అమలు తీరుపై పైలెట్ ప్రాజెక్టు నివేదికను చిన్నారెడ్డి గారు, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి వివిధ సమస్యలతో వచ్చే దరఖాస్తుదారుల పట్ల అధికారులు, సిబ్బంది సానుకూల ధోరణితో స్పందించాలని, అప్పుడే పిటిషనర్ల ముఖంలో సంతోషం చూడగలుగుతామని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కొనసాగుతున్న ప్రజావాణిని డివిజన్ స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం విస్తరించిందని, రానున్న కాలంలో మండల స్థాయిలో కూడా ప్రజావాణిని నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని చిన్నారెడ్డి తెలిపారు. సీఎం ప్రజావాణిలో ఓపికతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, నిర్వాహకులు హర్ష, ఆనందిత, అభిషేక్, అఖిల్, సీఎం ప్రజావాణి అధికారులు రాకేష్ రెడ్డి, జగన్, సహదేవ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం దేవరకద్ర మండలం నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే గన్ని బస్తాల కొరత తలెత్తకుండా తగినన్ని బస్తాలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని, అధిక సంఖ్యలో హమాలీలను నియమించుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు తగినన్ని వాహనాలను సమకూర్చి నింపి ఉంచిన బస్తాలను ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూర్ జననీ ఆగ్రోటెక్ బాయిల్డ్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసి లారీలను వెంటనే అన్‌లోడింగ్ చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి తరుగు కటింగ్ లేకుండా ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు



**రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ**
**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.. రైతులు అధైర్యపడొద్దు**
**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాలు, రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు**

**సమయం ప్రతినిధి, నల్లగొండ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పోచంపల్లి, బీబీనగర్ మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలోని ఇంద్రాకిలాద్రి రైస్ మిల్లును తనిఖీ చేసిన ఎమ్మెల్యే, అనంతరం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు బీబీనగర్ మండలం రుద్రవెల్లి ప్యాక్స్ (పీఏసీఎస్) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తాలు శాతం, లారీల లభ్యత, హమాలీల కొరత రాకుండా తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైస్ మిల్లు, ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలతో పాటు, అవసరమైతే స్థానిక ఫంక్షన్ హాళ్లను కూడా ధాన్యం నిల్వ కోసం వినియోగించుకోవాలని సూచించారు. లారీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, రవాణా ప్రక్రియను వేగవంతం, పారదర్శకం చేయాలన్నారు.అనంతరం జూలూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షపాతంగానే ఆలోచిస్తుందని, గత రెండేళ్లుగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి ధాన్యం సేకరిస్తోందని గుర్తుచేశారు.

## ధాన్యాన్ని మిల్లులకు వెంటనే పంపించాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



సమయం ప్రతినిధి, నల్లగొండ : ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన పీఏపల్లి మండలం అంగడిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు, తరలింపు ప్రక్రియపై సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతూ ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉందని ధాన్యం తరలింపులో ఎందుకు జాప్యం జరుగుతోందని కలెక్టర్ ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ వేగ వంతం చేసేందుకు అవసరమైన లారీలు, హమాలీల లాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

## మంత్రివర్గ ప్రక్షాళనకు రెడీ

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండున్నరేళ్లు కావస్తుంది. ఇప్పటికీ మంత్రివర్గంలో పూర్తిగా భర్తీ చేయలేదు. ఇంకా మంత్రివర్గంలో రెండు స్థానాలు ఖాళీలున్నాయి. ఎప్పటికప్పుడు మంత్రివర్గంలో ఖాళీలను భర్తీ చేస్తామని ఊరిస్తూనే ఉన్నారు. కానీ ఇంతవరకూ భర్తీ చేయకపోవడంతో ఆశావహుల్లో నిరాశ కలుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా పార్టీ పెద్దలతో మంత్రివర్గ విస్తరణపై చర్చించడానికి అంటూ ప్రచారం జరుగుతుండటం, రేవంత్ రిక్త హస్తాలతో తిరిగి రావడం సాధారణంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఇంకా పూర్తి కావాల్సి ఉంది. అవి పూర్తయిన తర్వాతనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీలో ప్రచారం జరుగుతుంది.తెలంగాణలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ తో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఉన్న మంత్రివర్గంలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



సమయం ప్రతినిధి// మంచిర్యాల: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బపల్లి లోని గోదాము, నస్పూర్ మండల కేంద్రంలోని గోదాము, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెంకట్రావుపేట లోని గోదాము, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, దండేపల్లి మండలం కన్నేపల్లిలో గల రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఇంటర్నెట్ డెస్క్: అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు వచ్చే నెలలో భారత పర్యటనకు రానుంది. ఈ నేపథ్యంలో టీమిండియా అఫ్గాన్‌తో ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇందుకోసం బీసీసీఐ భారత వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టెస్టు, వన్డే జట్లకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. కొన్ని నెలలుగా తీరిక లేకుండా క్రికెట్ ఆడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ విశ్రాంతినిచ్చింది. గత కొంత కాలంగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు వన్డేల్లో అవకాశం దక్కలేదు. వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నారు. అయితే ఐపీఎల్ సందర్భంగా గాయపడ్డ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యకు జట్టులో చోటిచ్చారు. కానీ మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ ఆధారంగానే తుది జట్టులో ఉండాలో? లేదో? నిర్ణయిస్తామని బీసీసీఐ తెలిపింది. మరోవైపు ఐపీఎల్ 2026లో సత్తా చాటుతున్న యువ ప్లేయర్లకు కూడా బీసీసీఐ జట్టులో అవకాశం ఇచ్చింది.

భారత వన్డే జట్టు:

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్య, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబె, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, గుర్‌నూర్ బ్రార్

భారత టెస్ట్ జట్టు:

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), రిషబ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, హర్ష్ దూబె, బ్రార్




ఇంటర్నెట్ డెస్క్: ఓ వైపు ఐపీఎల్ 2026 ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని రిటైర్‌మెంట్ చర్చ తారస్థాయికి చేరుకుంది. ఈ సీజన్‌లో సోమవారం సీఎస్కే.. చెపాక్‌లో తన ఆఖరి మ్యాచ్ ఆడేసింది. గాయం కారణంగా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని ధోని.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఆడతాడని భావించారు. కానీ అభిమానులకు మరోసారి నిరాశే ఎదురైంది. సీఎస్కే లీగ్ స్టేజ్‌లో మరొక్క మ్యాచ్ మాత్రమే ఆడనుంది. అందులో తలా బరిలోకి దిగే అవకాశాలు దాదాపుగా లేవు. అయితే ధోని అభిమానుల మదిలో ప్రస్తుతం ఒకటే ప్రశ్న మెదులుతోంది.. వచ్చే సీజన్‌లో అయినా తలా చెన్నై జెర్సీలో కనిపిస్తాడా? కీపింగ్ గ్లవ్స్‌తో స్టంప్స్ వెనకాల నిలబడతాడా? ఈ నేపథ్యంలో చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్.. ధోని భవిష్యత్తుపై స్పందించాడు.'ఈ ఏడాది ధోని జట్టుతో ఎక్కువ సమయం గడిపాడు. యువ ప్లేయర్లకు అది ఎంతో ఉపయోగపడింది. ధోని ఆడకపోయినా జట్టుపై అతడి ప్రభావం చాలా ఉంది. ఈ ఏడాది మేం చాలా ప్రయోగాలు చేశాం. కొత్త తరం ఆటగాళ్లకు అవకాశం ఇచ్చాం. అయితే ధోని వచ్చే సీజన్‌లో ఆడతాడా? లేదా? అనేది నేను నిర్ణయించలేను. పూర్తిగా మేనేజ్‌మెంట్ నిర్ణయం మీదే ధోని భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది' అని ఫ్లెమింగ్ వెల్లడించాడు. ఇదిలా ఉంటే, ధోని ఈ సీజన్‌లో యువ ప్లేయర్లకు అవకాశం ఇవ్వడం కోసం ఉద్దేశపూర్వకంగానే మైదానంలోకి దిగలేదనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కాగా సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సీఎస్కే 5 వికెట్ల తేడాతో ఓడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ఇషాన్ కిషన్(70) అద్భుతమైన ప్రదర్శనతో ఎస్ఆర్‌హెచ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ఓటమితో సీఎస్కే ప్లే ఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే. లీగ్ స్టేజ్‌లో చెన్నై ఇంకా ఒక మ్యాచ్ ఆడనుంది. మే 21న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టం చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సీఎస్కే 5 వికెట్ల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. దీంతో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా పేలవ ప్రదర్శన కనుబరుస్తున్నాడంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి సంజు శాంసన్‌కు జట్టు పగ్గాలు అప్పగించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మద్దతుగా నిలిచాడు.




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో భాగంగా జైపూర్ వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. టాస్ నెగ్గిన రాజస్థాన్.. ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత లఖ్‌నవూ బ్యాటింగ్‌కు దిగనుంది. 12 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్న ఆర్ఆర్‌కు ఈ మ్యాచ్ అత్యంత కీలకం. ఇందులో విజయం సాధిస్తే 14 పాయింట్లతో టాప్ 4కి వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో యశస్వి జైస్వాల్ జట్టును నడిపించనున్నాడు. ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారిన తరుణంలో ఆర్ఆర్ జట్టు లఖ్‌నవూపై నెగ్గుతుందో? లేదో? చూడాల్సి ఉంది. కాగా ఈ టోర్నీ నుంచి ఎల్ఎస్‌జీ ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే.

రాజస్థాన్ రాయల్స్ తుది జట్టు

యశస్వి జైస్వాల్(కెప్టెన్), ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), డొనొవాన్ ఫెర్రీరా, శుభమ్ దూబె, దాసున్ శనక, జోఫ్రా ఆర్చర్, సుశాంత్ మిశ్రా, సందీప్ శర్మ, బ్రిజేశ్ శర్మ, యశ్ రాజ్ పుంజా

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: వైభవ్ సూర్యవంశీ, యుధ్వీర్ సింగ్, అమన్ రావు పెరాలా, రవి బిష్ణోయ్, రియాన్ పరాగ్

ఎల్ఎస్‌జీ తుది జట్టు

రిషబ్ పంత్(కెప్టెన్, వికెట్ కీపర్), మిచెల్ మార్ష్, జోస్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, ఆయుశ్ బదోని, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, మొహ్సిన్ ఖాన్, మయాంక్ యాదవ్, ఆకాశ్ మహారాజ్ సింగ్, ప్రిన్స్ యాదవ్

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: ముకుల్ చౌదరి, మానిమారన్ సిద్ధార్థ్, దిగ్వేశ్ సింగ్ రాఠి, హిమ్మత్ సింగ్, కులకర్ణి




ఇంటర్నెట్ డెస్క్: నటుడు మాధవన్ కొడుకు వేదాంత్ అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌లో రికార్డులు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన జూనియర్ నేషనల్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో వేదాంత్ నాలుగు స్వర్ణాలు, మూడు రజత పతకాలు సాధించాడు. మలేషియన్ ఓపెన్‌లో భారత్ తరఫున ఐదు స్వర్ణ పతకాలు గెలిచి తన ప్రతిభను చాటుకున్నాడు. అయితే కొడుకు భవిష్యత్తు కోసం తన కుటుంబం తీసుకున్న కీలక నిర్ణయంపై నటుడు మాధవన్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. స్విమ్మింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న వేదాంత్ కెరీర్‌పై ప్రతికూల ప్రభావం పడకూడదనే ఉద్దేశంతో.. కరోనా సమయంలో దుబాయ్‌కు షిఫ్ట్ అయినట్లు మాధవన్ తెలిపారు. 'కరోనా లాక్‌డౌన్ సమయంలో ముంబై సహా దేశవ్యాప్తంగా స్మిమ్మింగ్ పూల్స్ మూతపడటంతో వేదాంత్ శిక్షణకు అంతరాయం ఏర్పడింది. ఎదుగుదల దశలో ఉన్న సమయంలో ప్రాక్టీస్ ఆగిపోతే వేదాంత్ అంతర్జాతీయ స్విమ్మింగ్ కెరీర్‌కే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావించాం. అదే సమయంలో జర్మనీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు క్రీడాకారుల కోసం ప్రత్యేక భద్రతా చర్యలతో స్మిమ్మింగ్ పూల్స్ ప్రారంభించాయి. దుబాయ్‌లో కూడా కఠిన నిబంధనలతో ప్లేయర్లకు శిక్షణ ఇస్తున్నారని తెలుసుకున్నాం. దీంతో దుబాయ్‌కి మాకాం మార్చాలని నిర్ణయించుకున్నాం. వెంటనే నా భార్య సరిత, కొడుకు వేదాంత్ దుబాయ్ వెళ్లారు. ఆ తర్వాత నేను కూడా అక్కడికి వెళ్లిపోయాను. మేము దుబాయ్‌కు షిఫ్ట్ అవ్వడం వేదాంత్ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది' అని మాధవన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

**ఈ గుర్తింపు శాశ్వతం కాదు..** 'నా బిజీ షెడ్యూల్ కారణంగా వేదాంత్‌తో పూర్తిగా సమయం కేటాయించలేకపోతున్నాను. నా భార్య సరితనే అతడి విషయంలో ఎక్కువగా బాధ్యత తీసుకుంటుంది. కొన్నిసార్లు మాత్రమే నా సలహాలు ఇస్తుంటాను. అయితే వేదాంత్ చిన్న వయసులోనే ఎక్కువ గుర్తింపు పొందడం నాకు కొంత ఆందోళన కలిగిస్తోంది. ఈ గుర్తింపు శాశ్వతం కాదు. ఇది జీవితంలో ఒక దశ మాత్రమే. అది అర్థం చేసుకునేంత పరిపక్వత అతడిలోనే ఉండాలి' అని మాధవన్ తెలిపారు.




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయ్యాయి. అయితే నాలుగో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. సన్‌రైజర్స్‌పై ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. వరుసగా మూడు మ్యాచుల్లో విజయం సాధించి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న సీఎస్కే.. సులువుగా ప్లే ఆఫ్స్‌కు వెళ్తుందని అభిమానులు భావించారు. కానీ ఆ తర్వాత అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచుల్లో ఓటమి పాలైంది. దీంతో చెన్నై జట్టు ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. లీగ్ స్టేజ్‌లో కేవలం మరొక్క మ్యాచ్‌లోనే సీఎస్కే తలపడనుంది. అయినప్పటికీ సీఎస్కేకి ప్లే ఆఫ్స్ చేరుకునే అవకాశాలు ఉన్నాయి. అదెలాగంటే..

13 మ్యాచులు ఆడిన సీఎస్కే.. 12 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. లీగ్ స్టేజ్‌లో మరొక్క మ్యాచ్ మాత్రమే ఉండటంతో గరిష్ఠంగా 14 పాయింట్ల వరకు మాత్రమే చేరే అవకాశం ఆ జట్టుకు ఉంటుంది. కానీ ఆ పాయింట్లు ప్లే ఆఫ్స్ బెర్తుకు హామీ ఇవ్వలేవు. ముందుగా సీఎస్కే చేయాల్సిన అత్యంత కీలకమైన పని.. మే 21న గుజరాత్ టైటాన్స్‌పై ఘన విజయం సాధించడమే. మెరుగైన నెట్‌రన్ రేట్ కూడా అత్యవసరం. జీటీపై సీఎస్కే ఓడితే.. టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది. గెలిస్తే 14 పాయింట్లతో రేసులో నిలిచే అవకాశం ఉంటుంది.

ఇతర జట్లపై ఆధారపడాల్సిందే..

సీఎస్కేకు జీటీపై విజయం ఒక్కటే సరిపోదు. ఇతర జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ చేతిలో ఓడిపోవాలి. అలా జరిగితే పంజాబ్ 13 పాయింట్లకే పరిమితమవుతుంది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు కూడా ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం పోటీ పడుతున్నాయి. రాజస్థాన్, కేకేఆర్ తలో రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా, డీసీ ఒక మ్యాచ్ ఆడనుంది. ఈ మూడు జట్లు ఆడే ప్రతి మ్యాచులోనూ ఓడిపోవాలి. మరోవైపు ఈ జట్లు 14 పాయింట్లతో సమానంగా నిలిస్తే అప్పుడు పోటీ అంతా నెట్ రన్‌రేట్ చుట్టూనే తిరుగుతుంది.



# కొత్త తల్లుల్లో కుంగుబాటు ఎందుకు?

**బిడ్డను చూసుకుని మురిసిపోవాల్సిన సమయంలో తీవ్రమైన మానసిక కుంగుబాటుకు లోనయ్యే పరిస్థితి 'పోస్ట్‌నేటల్ డిప్రెషన్'. ఈ స్థితికి లోనయ్యే తల్లులు, లక్షణాల ఆధారంగా వైద్యులను ఆశ్రయించి, కౌన్సెలింగ్ సహాయంతో, కుటుంబ సభ్యుల తోడ్పాటుతో తిరిగి మాతృత్వపు మధురిమలను ఆస్వాదించాలంటున్నారు వైద్యులు బిడ్డ పుట్టిన తర్వాత శరీరంలో చోటుచేసుకునే హార్మోన్ల అవకతవకల వల్ల కొత్త తల్లులు కొన్ని భావోద్వేగాలకు లోనవుతూ ఉంటారు.**

సమయం ప్రతినిధి

ఈ మానసిక కుంగుబాటును వైద్య పరిభాషలో 'పోస్ట్ నేటల్ బ్లూస్' అని అంటారు. 30 నుంచి 40్న మంది మహిళల్లో ఈ స్థితి బిడ్డ పుట్టిన రెండు, మూడు రోజుల్లోనే మొదలై, రెండు వారాల్లో మాయమైపోవచ్చు. ఈ తరహా పోస్ట్ నేటల్ బ్లూస్‌కు భిన్నంగా 'పోస్ట్ నేటల్ డిప్రెషన్' అనే సమస్య కొందరు కొత్త తల్లుల్లో తలెత్తుతుంది. ఈ సమస్య బిడ్డ పుట్టిన వారం తర్వాత మొదలవుతుంది. లేదా పోస్ట్ నేటల్ బ్లూస్ తీవ్రమై, పోస్ట్ నేటల్ డిప్రెషన్‌గా కూడా మారిపోవచ్చు. ప్రతి ఐదుగురు కొత్త తల్లుల్లో ఒకరికి ఈ పరిస్థితి తలెత్తవచ్చు. అలాగే సమస్య తీవ్రతల్లో కూడా వ్యత్యాసం ఉండొచ్చు. ఈ సమస్య కొందరిని ఒకట్రెండు వారాలు వేధిస్తే, ఇంకొందర్ని మరింత తీవ్రంగా, ఎక్కువ కాలం పాటు వేధిస్తుంది. ఈ పరిస్థితి ప్రమాదకరం.

### ఈ లక్షణాల మీద కన్నేసి...

తీవ్రమైన పోస్ట్ నేటల్ డిప్రెషన్‌కు లోనైన మహిళల్లో ఆత్మహత్య ఆలోచనలు తలెత్తవచ్చు. బిడ్డకు హాని తలపెట్టాలనే ఆలోచనలు కూడా వేధించవచ్చు. కాబట్టి కొత్త తల్లులకు ఈ పరిస్థితి పట్ల ముందస్తు అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఈ సమస్యలో ఇంకొన్ని లక్షణాలను కూడా ఎవరికి వారు గమనించుకోవాలి.

### అవేంటంటే...

బిడ్డ పుట్టక ముందు ఆనందాన్నిచ్చిన అంశాలేవీ తర్వాత ఆనందాన్ని ఇవ్వకపోవడం
తల్లినయ్యాననే ఆనందం, ఉత్సాహం క్రమేపీ తగ్గిపోవడం
విపరీతమైన కోపం, విపరీతమైన దుఃఖం
అకారణంగా ఏడ్వడం
మనసంతా బాధతో నిండిపోవడం
ఎల్లప్పుడూ విచారం వేధించడం
తెలియని భయం, ఆందోళన
మంచి తల్లిని కాననే ఆలోచన
తమను తాము నిరర్థకమైన వ్యక్తులమని భావించడం
నాకేమీ రాదు, నేనేమీ చేయలేను అనే వ్యతిరేక భావనలు కలగడం
బ్రతికి ఉండడం వ్యర్థం కాబట్టి చనిపోవడం మేలనే నిర్ణయానికి రావడం
ఈ కోవకు చెందిన వాళ్లు అప్రమత్తం

వైద్యులు, కొత్త తల్లుల్లో మానసిక కుంగుబాటు ముప్పును, గర్భిణిగా ఉన్న దశలోనే గుర్తిస్తూ ఉంటారు. అప్పటికే యాంగ్జయిటీ డిజార్డర్ ఉన్నా, మానసిక సమస్యల కుటుంబ చరిత్ర కలిగి ఉన్నా, గతంలో డిప్రెషన్‌కు లోనై ఉన్నా, సదరు మహిళలు, బిడ్డ పుట్టిన తర్వాత, పోస్ట్ నేటల్ డిప్రెషన్‌కు లోనయ్యే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి పూర్వ సమస్యలేవీ లేకపోయినా, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం జరగడం లాంటి తీవ్ర పరిణామాలను ఎదుర్కొన్నా, బిడ్డ పుట్టిన తర్వాత పోస్ట్ నేటల్ డిప్రెషన్‌కు లోను కావచ్చు. అలాగే హింసతో కూడిన అనుబంధాలను కొనసాగిస్తున్న మహిళలు, చేదు అనుభవాలను పొందిన మహిళలు కూడా ప్రసవం తర్వాత డిప్రెషన్‌కు లోను కావచ్చు. కాబట్టి వైద్యులు, ఆయా కోవలకు చెందిన మహిళలను గుర్తించి, ముందస్తుగానే హెచ్చరించడం వల్ల, వాళ్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, సమస్యతో సానుకూలంగా వ్యవహరించగలుగుతారు. అవసరాన్ని బట్టి వైద్యులను కలుస్తూ, సమస్యను సరిదిద్దుకోగలుగుతారు.

### ఇలా నడుచుకోవాలి

కొన్నిసార్లు కుంగిపోయి, తిరిగి కోలుకుని బిడ్డ ఆలనాపాలనలో ఆనందాన్ని ఆస్వాదించగలిగితే ఫరవాలేదు. కానీ అదే పనిగా కుంగుబాటులోనే కూరుకుపోయి, నిద్రాహారాలు మానేసి ఏడుస్తూ ఉన్నా, బిడ్డ పోషణను పట్టించుకోకపోతున్నా, వెంటనే అప్రమత్తం కావాలి. ఇలాంటి కుంగుబాటు ప్రతి కొత్త తల్లిలో సహజమే అయినప్పటికీ, తనను వేధిస్తున్న సమస్య గురించి చెప్తే, అందరూ ఏమనుకుంటారోననే భయం, అనుమానం కూడా వీరిలో వేధిస్తూ ఉంటాయి. కాబట్టి కొందరు మౌనంగా బాధను భరిస్తూ ఉండిపోతారు. నిజానికి ఇది సిగ్గుపడవలసిన విషయం ఏమాత్రం కాదు. సమస్య తీవ్రతను బట్టి అవసరమైతే వైద్యులను సంప్రతించడానికి ఏమాత్రం వెనకాడకూడదు. స్వల్ప డిప్రెషన్ వేధిస్తూ ఉంటే, బిహేవియరల్ థెరపీ తీసుకుంటే సరిపోతుంది. పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పుడు, మానసిక వైద్యులు సూచించే యాంటీ డిప్రెసెంట్స్ వాడుకోవాలి. ఈ మందులు వాడుతూ, బిడ్డకు నిక్షేపంగా పాలు ఇవొచ్చు. ప్రత్యేకించి కొత్త తల్లుల్లో తలెత్తే డిప్రెషన్‌కు సంబంధించి ప్రత్యేక మానసిక నిపుణులు కూడా ఉంటారు. కాబట్టి చికిత్స గురించి భయపడవలసిన అవసరం లేదు. పోస్ట్ నేటల్ డిప్రెషన్, సైకోసిసగా మారి, స్వీయ హాని లేదా బిడ్డకు హాని తలపెట్టాలన్నంత తీవ్రంగా ఉన్నప్పుడు ఆస్పత్రిలో చేర్చుకుని, చికిత్స అందించాల్సి ఉంటుంది. వెయ్యి మందిలో కేవలం ఒకరిద్దరికి మాత్రమే ఈ పరిస్థితి తలెత్తుతూ ఉంటుంది.

### కుటుంబ తోడ్పాటు కీలకం


తమ మనసులో చెలరేగే భావోద్వేగాల గురించి కొత్త తల్లులు భర్తతో, కుటుంబసభ్యులతో పంచుకోవడం ఎంత ముఖ్యమో, కొత్త తల్లుల్లో తలెత్తే ఈ తరహా లక్షణాల మీద కన్నేసి ఉంచి, వారితో సన్నిహితంగా మసలుతూ, అనురాగాన్ని పంచడం భర్త, ఇతర కుటుంబ సభ్యుల బాధ్యత. మరీ ముఖ్యంగా భర్తలు బిడ్డ ఆలనాపాలనా చూసుకోవడంతో భార్యకు సహకరిస్తూ ఉండాలి. కొత్త తల్లిని అనునయిస్తూ, ఓదారుస్తూ, తోడుగా ఉంటూ, బయటకు తీసుకువెళ్తూ మనసును తేలికపరుస్తూ ఉండాలి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి, వార్ధా, పెన్ గంగ, ప్రాణహిత వంటి నదులు.. కడెం, ధోతి వాగు, పెద్ద వాగు, కుప్టి వాగు, సాత్నాల వాగు వంటి ఇంకా అనేక వాగులు, వంకలు ప్రవహిస్తున్నా అవేవి పెద్దగా భూములను తడపడం లేదు. ఉప్పు నీటి సముద్రం వైపు ఉరకలేస్తూ వెళుతున్నాయి. ఇక్కడి నుంచి వెళ్లే ప్రతి చుక్కను ఒడిసిపట్టి ఈ జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు, హైదరాబాద్ నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరు అందించాలనే సంకల్పంతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకానికి తుమ్మిడిహెట్టి వద్ద శ్రీకారం చుట్టింది. ఉత్తర తెలంగాణ భూముల్లో బంగారు పంటలు పండించేందుకు వీలుగా ఈ పథకానికి రూపకల్పన చేసింది. రూ.11,500 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి చేసింది. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతో ఉమ్మడి రాష్ట్రంలోనే శ్రీపాద ఎల్లంపల్లి, మానేరు నదిపై మధ్యమానేరు జలాశయాల పనులను అప్పటి ప్రభుత్వం ప్రారంభించింది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయింది. మధ్యమానేరు పనులు దాదాపు సగం పూర్తయ్యాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పడడంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మిగతా జిల్లాల ప్రజలు ఎంతగానో ఆశపడ్డారు. సమయం ప్రతినిధి



# 'తుమ్మిడిహెట్టి'పై కుట్రలు మాని బీజేపీ కలిసిరావాలి

ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రీడిజైనింగ్ పేరుతో ప్రాణహిత--చేవెళ్ల పథకాన్ని కాళేశ్వరం ఎత్తిపోతలుగా మార్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రయోజనాలకు గండికొట్టింది. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించడంతో పాటు చాలా తక్కువ గ్రావిటీతో శ్రీపాద ఎల్లంపల్లి వరకు నీళ్లను తరలించవచ్చు. అక్కడి నుంచి పలు దశల్లో వర్షాభావ ప్రాంతాలైన చేవెళ్ల, తాండూరు, పరిగి ప్రాంతాలకు నీటిని ఎత్తిపోయవచ్చు. కానీ స్వప్రయోజనాల కోసం కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం చేపట్టింది. తుమ్మిడిహెట్టి వద్ద అయినా, కాళేశ్వరం వద్ద అయినా నీటి లభ్యతకు ప్రాణహిత నదే ఆధారం. ఎగువన ఉన్న తుమ్మిడిహెట్టి వద్ద ఉన్న నీరే దిగువన కాళేశ్వరం వద్ద అందుబాటులో ఉంటుంది. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే, 100 టీఎంసీలు నీరు వినియోగించుకోవచ్చని జలవనరుల నిపుణులు తేల్చి చెప్పారు. 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు చెందిన శివుని గ్రామం ఒక్కటే ప్రభావితమవుతుంది. సుమారు 1100 ఎకరాలు ముంపునకు గురవుతుందని, ఆ భూములకు చెందినవారే నిర్వాసితులవుతారని అప్పటి అధ్యయనాలే వెల్లడించాయి. కానీ ఇవేం పట్టించుకోని కేసీఆర్ రీడిజైనింగ్ పేరుతో రూ.లక్ష కోట్లతో మూడు బ్యారేజీలు నిర్మించారు. భారతదేశంలో భాక్రానంగల్, హీరాకూడ్; ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి భారీ ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మాణమయ్యాయి. దశాబ్దాలు గడుస్తున్నా అవి చెక్కుచెదరలేదు. కానీ కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల అవినీతి కారణంగా కాళేశ్వరం పట్టుమని పదేళ్లు కూడా నిలవలేదు. గోదావరికి వచ్చిన వరదకు కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయి కేసీఆర్ కుటుంబం అవినీతిని ప్రపంచానికి చాటింది. కాళేశ్వరం నిర్మాణంతో పాటు దాని నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండలా తయారైంది. ప్రాణహిత--చేవెళ్లలో భాగంగా నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి, మధ్య మానేరు, కాలువలు, ఇతర నిర్మాణాలను కూడా కాళేశ్వరంలో చూపుతూ అదంతా తమ ఘనతే అని కేసీఆర్, ఆయన పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మించడానికి పూనుకున్నారు. తమ చిరకాల స్వప్నమైన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దీని నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద చేపట్టే ప్రాజెక్టుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాలకు ప్రయోజనం కలుగుతుంది.గత లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, చేవెళ్ల లోక్‌సభ స్థానాలను బీజేపీ గెలుచుకుంది. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యారు. వారంతా ప్రాతినిధ్యం వహించే ప్రాంతాలకు సాగునీరు, ఆయా ప్రాంతాల్లోని పరిశ్రమలకు అవసరమయ్యే నీరు, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఈ పథకానికి కేంద్రం నుంచి అనుమతులు తీసుకువచ్చే బాధ్యత ఇక్కడి నుంచి గెలుపొందిన గొడం నగేష్, ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలపై ఉంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మన ముఖ్యమంత్రి భేటీ అయ్యి ముంపు సమస్యను పరిష్కరించి ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పిస్తే, తాము రాజకీయంగా సమాధి అవుతామనే భయం ఆ నేతలను వెంటాడుతోంది. అందుకే ఆ భేటీ జరగకుండా తెరవెనుక మోకాలడ్డే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే జన్మించి రాజకీయంగా ఉన్నత పదవులు సాధించడమే కాకుండా మహారాష్ట్రకు గవర్నర్‌గా సేవలందించిన చెన్నమనేని విద్యాసాగర్ రావు తనకున్న పలుకుబడితో దేవేంద్ర ఫడ్నవీస్‌ను భేటీకి ఒప్పించాలి. ఒకప్పుడు గోదావరి జలాల కోసం పాదయాత్ర చేసిన చరిత్ర విద్యాసాగర్‌రావుకు ఉంది. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణలోని వర్షాభావ ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ముంపు, నిర్వాసితులు వంటి సాకుతో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకులు తుమ్మిడిహెట్టికి గండి కొట్టాలనుకుంటున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకులు ఒకటి గుర్తుంచుకోవాలి. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టు ముంపు కోసమని ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని కూనవరం, చింతూరు, వరరామచంద్రపురం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను పూర్తిగా, భద్రాచలం పట్టణం మినహా భద్రాచలం మండలం మొత్తాన్నీ, బూర్గంపాడు మండలంలోని మెజారిటీ గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. పోలవరం ప్రాజెక్టు కింద విలీన మండలాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిధిలో సుమారు లక్ష మంది నిర్వాసితులవుతున్నారు.. వేలాది ఎకరాలు ముంపునకు గురవుతోంది. నిర్వాసితులయ్యే వారిలో అత్యధికులు కోయ, కొండరెడ్డి జాతులకు చెందిన గిరిజనులు... అయినా విశాల ప్రజాప్రయోజనాల కోసం పోలవరం ప్రాజెక్టును కేంద్రం తన నిధులతో చేపడుతోంది. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో చేపట్టే ప్రాజెక్టుతో ముంపునకు గురయ్యే గ్రామం ఒక్కటే. తెలంగాణ ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ ఎంపీలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పించాలి. లేకుంటే తెలంగాణ భవిష్యత్ తరాలు బీజేపీ ప్రభుత్వాన్ని, బీజేపీ నాయకులను క్షమించరు.



# మూడు సినిమాల్లోనూ 'అన్న'గా యన్టీఆర్!

తెలుగునాట 'అన్న' అనగానే చప్పున గుర్తుకు వచ్చేది మహానటుడు నటరత్న యన్టీఆర్ అనే చెప్పాలి. ఆయన నటించిన మూడు చిత్రాలు మే 19న మూడు రకాలుగా పూర్తయ్యాయి. ఈ మూడింటిలోనూ యన్టీఆర్ 'అన్న'గా నటించారు. నటరత్న యన్టీఆర్ నటించిన మూడు చిత్రాలు ఒక్కోటి ఐదేళ్ళ గ్యాప్ తో మే 19 తేదీనే రిలీజ్ అయ్యాయి. అలా 1966 మే 19న రిలీజైన 'మంగళసూత్రం' 60 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఆ తరువాత ఐదేళ్ళకు అంటే 1971లో సేమ్ డేట్ కు జనం ముందు నిలచిన 'రైతుబిడ్డ' కు 55 సంవత్సరాలు నిండాయి. ఆ పై ఐదేళ్ళకు వచ్చిన 1976 నాటి 'మగాడు'కు 50 ఏళ్ళు పూర్తయ్యాయి. అదేమీ పెద్ద విశేషం కాదే అనుకోవచ్చు. అయితే ఈ మూడు చిత్రాల్లోనూ యన్టీఆర్ 'అన్న'గా నటించారు. 'మంగళసూత్రం'లో యన్టీఆర్ తమ్మునిగా పద్మనాభం నటించారు. 'రైతుబిడ్డ'లో రామారావు తమ్ముని పాత్రలో జగ్గయ్య అభినయించారు. 'మగాడు'లో యన్టీఆర్, రామకృష్ణ అన్నదమ్ములుగా కనిపించారు.

**తమ్ముడంటే ప్రాణం పెట్టే అన్నగా...**

ఏ.కే. వేలన్ స్వీయ దర్శకత్వంలో యన్టీఆర్ హీరోగా 'మంగళసూత్రం' చిత్రాన్ని నిర్మించారు. 60 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో దేవిక, వాసంతి నాయికలుగా నటించారు. ఈ చిత్రానికి టి.చలపతిరావు సంగీతం సమకూర్చారు. శ్రీశ్రీ, కొసరాజు, దాశరథి పాటలు రాశారు. ఈ మూవీ అంతగా అలరించలేదు. రిపీట్ రన్స్ లో మాత్రం మంచి ఆదరణ పొందింది. ఈ మూవీ వచ్చిన ఐదేళ్ళకు 'రైతుబిడ్డ' మే 19నే విడుదలయింది. బి.ఏ.సుబ్బారావు దర్శకత్వంలో కోట్ల వెంకటరామయ్య నిర్మించిన 'రైతుబిడ్డ' శతదినోత్సవం జరుపుకుంది. వాణిశ్రీ నాయికగా నటించారు. ఇందులో సవతి తల్లి కొడుకైనా తమ్ముడంటే ప్రాణమిచ్చే అన్నయ్యగా తనదైన అభినయంతో ఆకట్టుకున్నారు యన్టీఆర్. ఈ చిత్రానికి యస్.హనుమంతరావు స్వరకల్పన చేశారు. కొసరాజు, సి.నారాయణ రెడ్డి పాటలు సమకూర్చారు.

**దీవార్' రీమేక్ 'మగాడు'...**

యన్టీఆర్ హిందీ చిత్రాల రీమేక్స్ తో జైత్రయాత్ర చేస్తున్న సమయంలో రూపొందిన సినిమా 'మగాడు'. హిందీలో ఘనవిజయం సాధించిన 'దీవార్' ఆధారంగా తెలుగులో 'మగాడు' తెరకెక్కింది. ఒకప్పుడు యన్టీఆర్ తో 'దాసి', 'నర్తనశాల', 'శకుంతల' వంటి చిత్రాలు నిర్మించిన ఆయన హీరోయిన్ లక్ష్మీరాజ్యం నిర్మాతగా 'మగాడు' రూపొందింది. యస్.డి.లాల్ దర్శకత్వం వహించారు. యన్టీఆర్ జోడీగా మంజుల, రామకృష్ణ జంటగా లత నటించారు. అమ్మంటే ప్రాణం పెట్టే అన్నదమ్ముల కథతో 'మగాడు' తెరకెక్కింది. సంఘవిద్రోహక శక్తిగా ఉన్న అన్నను సొంత తమ్ముడు కాల్చిచంపే కథతో 'మగాడు' రూపొందింది. యాభై ఏళ్ళ క్రితం వచ్చిన 'మగాడు' అభిమానుల ఆదరణ చూరగొంది.



# రిలాక్స్ అవ్వండి ఫ్రెండ్స్..


తాను ఒంటరిగా ఉన్నానంటూ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ సోమవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేయగా అది వైరల్ అయిన సంగతి తెలిసిందే! షర్ట్ లేకుండా ఇన్‌స్టాలో ఫొటో షేర్ చేసి ఒంటరితనం గురించి నోట్ రాశారు. అది క్షణాల్లో వైరల్ అయింది. దీంతో ఆయన ఫ్యాన్స్ ఆందోళనకు గురై, ఏమైందంటూ వరుస పోస్ట్‌లు పెట్టారు. దీనిపై సల్మాన్ ఖాన్ స్పందించారు. 'ఆ పోస్ట్ నా వ్యక్తిగత జీవితానికి సంబంధించినది కాదు. ఇంతమంది అభిమానులు, ఇంత పెద్ద కుటుంబం, స్నేహితులు ఉన్నప్పుడు ఎలా ఒంటరినవుతాను?

నేను నా గురించి మాట్లాడలేదు. మీ అందరి ప్రేమాభిమానాలు నాకు తోడుగా ఉంటే నేను ఒక్కడినే అనే భావన ఎందుకు వస్తుంది? మీరంతా నాతో ఉంటున్నా.. అలా అనుకుంటే నేను కృతజ్ఞత లేనివాడిని అవుతాను. నా కోసం కొంచెం సమయం కేటాయించుకోవాలనిపించిందంతే. దాన్ని అభిమానులు, నెటిజన్లు హైలైట్ చేస్తూ వార్తలో నిలిచేలా చేశారు. మా అమ్మ కూడా నన్ను 'ఏమైంది నాన్న' అని అడుగుతోంది. ప్లీజ్.. రిలాక్స్ అవ్వండి ఫ్రెండ్స్' అని తన తాజా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' చిత్రంలో నటిస్తున్నారు. దీనితోపాటు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ముంబైలో చిత్రీకరణ జరుగుతోంది. దిల్ రాజు నిర్మాత.



# వచ్చే ఎన్నికల్లో పోటీ..

మంచు మనోజ్ సంచలన ప్రకటన చేశారు. తన భార్య మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రకటించారు. తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి మనోజ్ దంపతులు ఇటీవల ఐక్య సంస్థను మొదలు పెట్టిన సంగతి తెలిసిందే! దానిపై ఉన్న పలు సందేహాలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 20న పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించిన ఐక్య గురించి వివరించారు. 'ఇది రాజకీయ సంస్థ కాదు. దానికి, దీనికి ఏ సంబంధం లేదు. ప్రజల వైపు మాట్లాడే గొంతుకగా ఉండేందుకు ఈ సంస్థను ప్రారంభించాం. దీని కార్యకలాపాల కోసం సొంత నిధులను ఉపయోగించనున్నాం. నా భార్య మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనుంది. ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యాం' అని అన్నారు. మీ తండ్రితో ఉన్న గొడవలు సద్దుకున్నాయా? అన్న ప్రశ్నకు 'అది ఎవరిని అడగాలో మీకు తెలుసు.





# రామ్ కోసం 5 కోట్ల ఆర్టిస్ట్..

ఈ మధ్యకాలంలో రామ్ పోతినేని నుంచి వచ్చిన 'ఆంధ్రాకింగ్ తాలూక' చిత్రం అంతంత మాత్రంగానే ఆడింది. ఎక్కువ టైమ్ తీసుకోకుండా నెలల్లోనే తదుపరి చిత్రం గురించి ప్రకటన చేశారు. రామ్. ఆయన పుట్టిన రోజున కొత్త సినిమా ప్రకటన చేశారు. రామ్ దర్శకత్వంలోనే ఈ సినిమా తెరకెక్కనుంది. ఆయన నటిస్తున్న 23వ (Rapo 23) సినిమా ఇది. తాను రాసుకున్న కథను తానే డైరెక్ట్ చేయబోతున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకెళ్లనుంది. ప్రస్తుతం నటీనటులు, సాంకేతిన నిపుణుల ఎంపిక పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే ఈ సినిమాకు ప్రతినాయకుడిగా ఎస్.జె సూర్యను ఎంపిక చేసినట్లు తెలిసింది. తొలుత ఈ పాత్ర కోసం మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్‌ను అనుకున్నారు. ఆయనతో చర్చలు కూడా జరిగాయట. కానీ ఇప్పుడు ఎస్.జె సూర్యపై దృష్టి పెట్టారు రామ్. ప్రస్తుతం ఆయన రెమ్యునరేషన్ దాదాపుగా రూ.5 కోట్లు.. ప్రస్తుతం ఆ మాటలే నడుస్తున్నాయని టీమ్ నుంచి సమాచారం. సూర్య ఓకే చెప్పేస్తే అంతా సెట్ అయినట్టే. ఇక హీరోయిన్‌గా శ్రీనిధిశెట్టి పేరు వినిపిస్తోంది. హీరోయిన్ ఓకే అయితే రామ్, శ్రీనిధికి ఇది తొలి సినిమా అవుతుంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.




# సీఎంకు నెంబర్ ప్లేట్ గిఫ్ట్!

ఎవరైనా సీఎంకు గిఫ్ట్ ఇవ్వాల్సి వస్తే ఖరీదైన ఏ పంచలోహ విగ్రహమో, చారిత్రక కట్టడం రెప్లికానో ఇస్తారు. కానీ చిత్రంగా తమిళనాడు సీఎం విజయ్‌కు ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు కారు నెంబర్ ప్లేట్‌ను గిఫ్ట్ గా ఇచ్చాడు. అంతేకాదు... ఆ ఫోటోను వెంకట్ ప్రభు సోషల్ మీడియోలో పోస్ట్ చేయడంతో దానిపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఇంతకూ వెంకట్ ప్రభు ఎందుకు ఆ గిఫ్ట్ ఇచ్చాడంటే... ఆ నంబర్ ప్లేట్ విజయ్ హీరోగా రూపుదిద్దుకున్న 'గోట్' సినిమాలో అతను నడిపే కారు నంబర్. ఈ సినిమాకు వెంకట్ ప్రభునే దర్శకుడు. ఈ సినిమాలో విజయ్ ఉపయోగించే కారు నంబర్ టి.ఎన్. 07 సీఎం 2026. విజయ్ తమిళ వెట్రి కళగమ్ పార్టీ పెట్టిన కొద్ది రోజులకు 'గోట్' మూవీ విడుదలైంది. రాబోయే రోజుల్లో విజయ్ పార్టీనే విజయం సాధిస్తుందని, ఆయనే తమిళనాడు సీఎం అవుతారని వెంకట్ ప్రభు ఊహించారు. అందుకే ఆయన కారు నంబర్‌లో సీఎం 2026 అని వచ్చేలా పెట్టారు. ఫ్యూచర్ ను ముందే ఊహించిన వెంకట్ ప్రభును ఎన్నికల ఫలితాలు రాగానే అందరూ అభినందనలతో ముంచెత్తారు. దాంతో అదే నంబర్ ప్లేట్ ను ఫోటోగా ఫ్రేమ్ చేయించి, దానిని సీఎం విజయ్‌కు వెంకట్ ప్రభు గిఫ్ట్ గా అందించాడు. విజయ్ సైతం ఆనందంగా ఆ కానుకను స్వీకరించారు. సినిమా కథల విషయంలోనే కాదు... గిఫ్ట్స్ విషయంలోనూ వెంకట్ ప్రభు ఆలోచన భిన్నంగా ఉంటుందని సన్నిహితులు కితాబిస్తున్నారు.


DREAM WARRIOR PICTURES

**Public Announcement/Press Release**

19/05/2026

Dream Warrior Pictures wishes to express its sincere respect and admiration for **Maestro Mr. Ilaiyaraaja** and his extraordinary contribution to Indian cinema and music, which has inspired generations and continues to hold a special place in the hearts of audiences across the world.

We understand that a particular dialogue appearing in Karuppu has caused concern and has upset him. We sincerely regret that the dialogue has resulted in such sentiments.

There was absolutely no intention to offend, hurt, or disrespect Mr. Ilaiyaraaja, his contribution, or his rights in any manner. The reference formed part of a broader satirical context and was not conceived as a personal remark directed at him.

However, we deeply value and respect his feelings and, as a gesture of our regard, we have decided to remove/modify the concerned portion in future versions and subsequent exploitations of the film.

We extend our sincere regards and continue to hold him in the highest respect.

...oes Apartments, Door No: 50/103, Poes Road, Teynampet, Chennai - 600018.
Tel: +91 - 44 - 42327789 | mail@dwp.in

# ఇళయరాజాకు క్షమాపణలు!

మాస్ట్రో ఇళయరాజాతో ఏదీ అంత ఈజీ కాదు. ఆయన పాటలనే కాదు... ఆయనపై సెటైరిక్ గా డైలాగ్స్ వేసినా క్షమించారు. అయితే ఈసారి హర్ట్ అయ్యింది ఇళయరాజా కాదు. ఆయన అభిమానులు. దాంతో దిగివచ్చిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ టీమ్ ఆయనకు క్షమాపణలు తెలిపింది. ఇంతకూ విషయం ఏమిటంటే... సూర్య హీరోగా ఆర్జే బాలాజీ తెరకెక్కించిన 'కరుప్పు' (తెలుగులో వీరభద్రుడు) సినిమా ఇటీవల విడుదలైంది. సినిమాకు డివైడ్ టాక్ వచ్చినా ఓపెనింగ్స్ మాత్రం అదిరిపోయాయి. ఈ మధ్యకాలంలో మొదటి వారాంతానికే దాదాపు 150 కోట్లను వరల్డ్ వైడ్ ఈ సినిమా కలెక్ట్ చేసిన సినిమాగా 'కరుప్పు' నిలిచింది. ఇదిలా ఉంటే... ఇందులో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాపై సెటైరిక్ డైలాగ్స్ కొన్నింటి పెట్టారు. ద్వితీయార్థంలో సాంగ్స్ కాపీ రైట్‌పై వ్యంగ్యాస్త్రాలను సంధించారు. ఈ మధ్య కాలంలో తన సినిమా పాటలను ఎవరు అనుమతి లేకుండా వాడుకున్న ఇళయరాజా నిర్మొహమాటంగా వారిపై కోర్టులో కేసు వేస్తున్నారు. దాంతో ఆయనను ఉద్దేశించే మేకర్స్ ఈ డైలాగ్స్ పెట్టారని అభిమానులు బాధ పడ్డారు. ఈ విషయంలో సోషల్ మీడియాలో పెద్ద చర్చే జరుగుతోంది.

దాంతో వెంటనే మేలుకొన్న మేకర్స్... ఇళయరాజాకు బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో పాటు ఆ డైలాగ్స్ ను తొలగిస్తున్నట్టు తెలిపారు. ఎవరినీ కించపరచడం తమ ఉద్దేశ్యం కాదని, సరదాగా వినోదం కోసం రాసిన సంభాషణలు తప్పితే అవి ఎవరినీ దృష్టిలో పెట్టుకుని రాయలేదని పేర్కొన్నారు. సంగీత దర్శకుడు ఇళయరాజా అంటే తమకెంతో గౌరవమని, భారతీయ సినీ సంగీతంలో ఆయన భాగస్వామ్యాన్ని తక్కువ అంచనా వేయలేమని అన్నారు. బహిరంగంగా తన క్షమాపణలను తెలియచేయడంతో ఇళయరాజా అభిమానులు కొంత శాంతించారు. మరి దీనిపై ఇళయరాజా ఏమైనా స్పందిస్తారా లేదా అనేది చూడాలి.

OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085